క్లుప్తంగా

వైద్య శిబిరానికి స్పందన



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

జి.సిగడాం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ మండల నాయకుడు పున్నాన అక్కలనాయుడు కోరారు. మంగళవారం పెంట గ్రామంలో సర్పంచ్ పున్నాన సోనియా ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 312 మందిని పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు బుడుమూరు యశ్వంత్, పేకల సుమబిందు, సీహెచ్ఓ కుప్పిలి శివప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు మక్క శ్రీలత, ఉప సర్పంచ్ యు.సత్యనారాయణ, సూపర్ వైజర్ జి.భాస్కరరావు, హెల్త్ అసిస్టెంట్లు పేడాడ సత్తెరాజు, పాగిరి శేఖర్, సురేష్, రమేష్, కార్యదర్శి పొట్నూరు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

14న పుష్పయాగం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాండ్రింగి వీధిలో ఉన్న కామాక్షి పీఠం వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 14న పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు పీఠం నిర్వాహకులు వేదుల వెంకటరమణ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అష్టోత్తర శత కలశాభిషేకం, అమ్మవారికి విశేష అలంకరణ జరుగుతుందని, భక్తులంతా పాల్గొనాలని కోరారు.

కళావేదిక ప్రారంభం



ముద్దాడ ఉన్నత పాఠశాలతో కళా వేదిక ప్రారంభిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బెండు రామకృష్ణ, ఎంపీపీ శాస్త్రి స్మారకార్థం నిర్మించిన కళా ప్రాంగణాన్ని కుటుంబ సభ్యులు మంగళవారం ప్రారంభించారు. పాఠశాల ప్రగతికి తమ వంతు కృషి చేస్తామని, భవిష్యత్తులో 10వ తరగతి మెరిట్ విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బెండు రామారావు, మండ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

72 మందికి ఇళ్ల పట్టాలు



ముద్దాడలో ఇళ్ల పట్టాలు అందజేస్తున్న నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ గ్రామ పరిధిలోని జగనన్న కాలనీలో మంగళవారం 72 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. రిజిస్ట్రేషన్లు సైతం పూర్తి చేశారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు ప్రారంభించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు బెండు ఆదిలక్ష్మి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దాడ శంకర్, నాయకులు బెండు రామారావు, సాధు అసిరినాయుడు, గ్రామ కార్యదర్శి సుమలత, వీఆర్వో షణ్ముఖరావు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



కార్యక్రమంలో పాల్గొన్న క్యాంపస్ అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని ఎస్ఎంపురంలోని రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకట ధన గోపాలబాలాజీ అన్నారు. క్యాంపస్‌లో మంగళవారం యోగా విభాగం ఆధ్వర్యంలో జలధౌతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీర్ణ వ్యవస్థ మెరుగుకు జలధౌతి ఉపయోగపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ ఎల్.సుధాకర్‌బాబు, ఏఓ ముని రామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ, యోగా విభాగం అధ్యక్షులు జి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

సకాలంలో రుణాలు మంజూరు



రుణమేళా నిర్వహిస్తున్న బీఎం సంగీత

రణస్థలం: ప్రభుత్వ, బ్యాంకింగ్ సేవల ద్వారా సకాలంలో స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ రణస్థలం శాఖ మేనేజర్ డి.సంగీత తెలిపారు. కొండములగాంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రుణమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 19 స్వయం సంఘాలకు రూ. 2.5 కోట్లు రుణాన్ని మంజూరు చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఐకేపీ డీపీఎం నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వసనీయతకు చిరునామా వైఎస్సార్‌సీపీ

రణస్థలం: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి సకల జనులకు సంపూర్ణ న్యాయం చేస్తూ విశ్వసనీయతకు చిరునామాగా నిలుస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ, జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, లావేరు మండల ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు టొంపల సీతారాం, మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, నాయకులు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, అలుపన నారాయణరెడ్డి, పిల్ల ఆనందపాత్రుడు, కింతలి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: మండలం కేంద్రం జి.సిగడాంతో పాటు అన్ని పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలి అప్పలసూరి, సర్పంచులు భూపతి సురేష్‌కుమార్, ముద్దాడ గౌరీ, బాలి రమేష్, మహదాస్యం నారాయణరావు, ఎంపీటీసీ కీర్తి తవుడమ్మ, నాయకులు అలపాన శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గార: మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను 99 శాతం అమలు చేసిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని రాష్ట్ర అగ్రిమిషన్ సభ్యుడు, ఎంపీపీ గొండు రఘురాం, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. గారలోని వైఎస్సార్ కూడలి వద్ద పార్టీ కన్వీనర్ పీస గోవిందరాజులు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, మార్పు పృథ్వీరాజ్, కొయ్యాన నాగభూషణం, యాళ్ల నారాయణమూర్తి, శిమ్మ ధర్మరాజు, గంగు రామారావు, ముద్దాడ గోవిందరావు, కెప్టెన్ ఎర్రన్న, కోట రామారావు, గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



జి.సిగడాం: మండల కేంద్రం జి.సిగడాంలో జెండా ఎగురవేస్తున్న నాయకులు



గార: ఆవిర్భావ దినోత్సవ కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

ప్రగతి పథంలో పల్లెలు



ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో రైతు భరోసా కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



జి.సిగడాం: శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్

ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించాయని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. భగీరథపురంలో విలేజ్ హెల్త్ క్లినిక్, డి.మత్స్యలేశంలో గ్రామ సచివాలయం, ధర్మవరంలో రైతు భరోసా కేంద్రం భవనాలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, పీఆర్ డీఈ సీతన్నాయుడు, ఏఈ సూర్యచంద్ర, వ్యవసాయ అధికారి సురేష్, నాయకులు మూగి శ్రీరాములు, మాడుగుల మురళీధర్‌బాబా, ముద్దాడ శంకర్, సర్పంచ్ ఈశ్వరమ్మ... ఈక్షిత, మండల విప్ బగ్గు రాజారావు, ఎంపీటీసీ వలసమ్మ, గుండ భాగ్యశ్రీ, మూగి గురుమూర్తి, మొదలవలస కృష్ణారావు, సత్తారు గోపి, నక్క కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జి.సిగడాం: రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం జాడ గ్రామంలో రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్ పాలనలో సాకారమైందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, సర్పంచ్ మహేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు పెద్ది శ్రీనివాసరావు, నాయకులు మీసాల దానకర్ణ, చిక్కాల ధర్మారావు, కోరాయి అప్పారావు, కోరాడ కేశ్వరరావు, ఇజ్జి కోటి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం

- వైఎస్సార్ చేయూత సంబరాల్లో ఎమ్మెల్యే కిరణ్



మహిళలకు చేయూత చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కిరణ్

జి.సిగడాం : రాష్ట్రంలో ప్రతి మహిళను లక్షాధికారి చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం జి.సిగడాంలో వైఎస్సార్ చేయూత సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.7 కోట్ల 28 లక్షల 25 వేల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసరా, చేయూత వంటి పథకాలు మహిళల అభ్యున్నతికి దోహదపడతాయని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ, నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వాండ్రంగి అరుణకుమారి, జేసీఎస్ ఏసీ కన్వీనర్ డోల వెంకటరమణ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాన ప్రమీలరాణి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, మహిళా కన్వీనర్లు కంది రమాదేవి, గురాన మానస, మహంతి విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటసాయి, పిల్లల శివకుమార్, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాద్, పార్టీ ఇన్‌చార్జి మాడుగుల మురళీధర్‌బాబా, పీఏసీఎస్ చైర్మన్ ఎర్నేన ప్రకాశరావు, బూరాడ చిన్నారావు, పల్లేడ సన్యాసిరావు, తిరుమరెడ్డి గౌరీశంకరరావు, సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కీర్తి తవుడమ్మ, ఎంపీడీఓ వెంకన్నబాబు, ఐకేపి ఏసీ పి.రవికుమార్, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామ సచివాలయం యూనిట్‌గా రానున్న సార్వత్రిక ఎన్నికలకు క్యాడర్ సిద్ధం కావాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం బుడగుట్లపాలెం, కుప్పిలి, కొయ్యాం, బడివానిపేట, డి.మత్స్యలేశం, భగీరథపురం, ధర్మవరం, జరజాం గ్రామాల్లో మేం సిద్ధం–మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, గ్రామ వలంటీర్లు సమష్టిగా పార్టీ కోసం కృషిచేయాలని కోరారు. ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలు తీసుకు వెళ్లాలన్నారు. గత జన్మభూమి కమిటీల పాలన, ప్రస్తుత పాలన వ్యత్యాసాలు వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జి.సిగడాం: జగనన్న గెలుపునకు సమష్టిగా పని చేయాలని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే మీసాల నీలకంఠం నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్.పి.ఆర్.పురంలో మాజీ ఎంపీపీలు గొర్లె పరిమళ, మీసాల లక్ష్మి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మేలు జరగకుండా ఉండేందుకు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, కన్వీనర్లు, గృహసారథులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల మహిళా కన్వీనర్లు కంది రమాదేవి, గురాన మానస, మహంతి విజయలక్ష్మి, బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, కంది సాయికిరణ్, జగన్, కోటి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు



వాడాడలో పట్టాలు పంపిణీ చేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



అంపోలులో పట్టాలు పంపిణీ చేస్తున్న మండల ప్రజాప్రతినిధులు

గార: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ ఉచితంగా ఇళ్ల స్థలాలతో పాటు పక్కా ఇళ్లు నిర్మించేందుకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం వాడాడ, అంపోలు పంచాయతీ రామకృష్ణాపురంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్‌లు పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముంజేటి కృష్ణమూర్తి, మార్పు పృథ్వీరాజ్, పీస శ్రీహరిరావు, సర్పంచ్‌లు గొండు జయరాం, సుంకాన సురేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో 8 మందిపై కేసు

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో వ్యక్తిగత కక్షల నేపథ్యంలో సోమవారం రాత్రి కాకర్ల రాజేష్ అనే యువకుడిపై అదే గ్రామానికి చెందిన వ్యక్తులు దాడిచేశారు. గాయపడిన వ్యక్తి శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసిన పోలీసులు క్షతగాత్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సాదు మధుతోపాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా హక్కుల పరిరక్షణకు కృషి



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, గ్రామస్తులు

ఎచ్చెర్ల క్యాంపస్: మహిళా హక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని జాతీయ సేవా పథకం పీవో డాక్టర్ డి.తాతారావు అన్నారు. ధర్మవరంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం మంగళవారం కూడా కొనసాగింది. మహిళా హక్కుల పరిరక్షణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాల నియంత్రణ, బాలికా విద్య, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పంచిరెడ్డి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి



రామారావును సన్మానిస్తున్న వైద్యులు

శ్రీకాకుళం: ఉద్యోగులు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని రిమ్స్ వైద్యులు ప్రసన్న కుమార్, సుభాషిని, రమేష్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం జీజీహెచ్ ఆస్పత్రిలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి పంకు రామారావు ఉద్యోగ విరమణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ వైద్య శాఖలో చేసిన సేవలు ఎన్నడూ మరిచిపోలేమన్నారు. అనంతరం రూ.10 వేలు నగదు బహుమతిని రామారావుకు అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బాంధవుడు బొడ్డేపల్లి



రాజగోపాలరావు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

శ్రీకాకుళం అర్బన్: దివంగత బొడ్డేపల్లి రాజగోపాలరావు రైతు బాంధవుడని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. శ్రీకాకుళంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం రాజగోపాలరావు జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనివేళల్లో మార్పులు చేయాలి

గార: వేసవి ఎండల నేపథ్యంలో ఉపాధి పనుల్లో పనివేళల్లో మార్పులు చేయాలని డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు అన్నారు. మంగళవారం గార మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 6.30 గంటలకే పని ప్రారంభించి 10.30 ముగిసేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో బి.కల్యాణి, ఏపీఓ సీహెచ్ సంధ్యారాణి పాల్గొన్నారు.

సమసమాజ స్థాపనే లక్ష్యంగా పాలన



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని డీసీసీబీ కాలనీలో చాపురం–2 సచివాలయం నూతన భవనాన్ని 19వ డివిజన్ ఇన్‌చార్జి బిర్లంగి రామ్మోహన్ ఆధ్వర్యంలో మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు లేనప్పుడే ఉద్యమాలు ఉండవని, అప్పుడే నిజమైన సమసమాజ నిర్మాణమవుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఉద్యమాలు లేవని, దొంగతనాలు, బందిపోట్లు, నక్సలిజం వంటి సమాజ రుగ్మతలు చాలా వరకు తగ్గాయని చెప్పారు. సమాజాభివృద్ధికి సీఎం ఎంతగానో కృషి చేస్తున్నారని, ఆయన చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం.వి.పద్మావతి, ఎంపీపీ, జెడ్పీటీసీ ప్రతినిధులు అంబటి నిర్మల శ్రీనివాస్, రుప్ప దివ్య శ్రీధర్, చిట్టి జనార్దనరావు, చల్ల శ్రీను, అలివేలు మంగ, సాధు వైకుంఠరావు, గొప్పు సంతోష్, నల్లి ఆశా దీపిక, గుడ్ల దామోదర్, కె.గణేష్, ఎన్ని కళ్యాణ్ చక్రవర్తి, బిర్లంగి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం టు అయోధ్య

శ్రీకాకుళం/శ్రీకాకుళం అర్బన్:



సైకిల్ యాత్రికుడు మహేంద్రను అభినందిస్తున్న క్లబ్ ప్రతినిధులు

హైందవ ధర్మం, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా సైక్లింగ్‌పై అవగాహన పెంచడంతో పాటు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించే దిశగా విశాఖపట్నం అచ్యుతాపురం గ్రామానికి చెందిన పైలా మహేందర్ అయోధ్య నగరానికి సైకిల్ యాత్ర చేపట్టారు. ఈయన మంగళవారం ఉదయం శ్రీకాకుళం చేరుకున్న సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎన్ఎస్‌వీ ప్రసాద్, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు శాసనాపు జోగినాయుడు, గేదెల ఇందిరాప్రసాద్, కొంక్యాన వేణుగోపాల్, గేదెల లక్ష్మీ, అంధవరపు జ్యోతిర్మయి, బి.రవిశంకర్, మల్లిబాబు పాల్గొన్నారు.

ముమ్మరంగా తనిఖీలు



కారులో లగేజీని తనిఖీ చేస్తున్న టూటౌన్ సీఐ ఉమామహేశ్వరరావు

శ్రీకాకుళం క్రైమ్ : విశాఖ నుంచి జిల్లా కేంద్రంలోకి ప్రవేశించే సింహద్వారం వద్ద సోమవారం అర్ధరాత్రి టూ టౌన్ సీఐ గుండుమోను ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. గంజాయి, మద్యం, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా జరగకుండా ఎస్పీ రాధిక ఆదేశాల మేరకు నైట్‌బీట్ బృందాలతో వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్ధరాత్రి వేళ తిరుగుతున్న యువతను ఆపి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి కారణం లేకుండా తిరగకూడదంటూ కౌన్సిలింగ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అర్ధరాత్రి మద్యం, ఇతరత్రా మత్తు పదార్థాలు సేవించి శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని సీఐ హెచ్చరించారు.

ఉత్తమ సేవలతో గుర్తింపు



గోవిందరావును సన్మానిస్తున్న నాయకులు

గార: ఉత్తమ సేవలు ఎల్లప్పుడూ గుర్తింపునిస్తాయని ఎంపీపీ, రాష్ట్ర అగ్రిమిషన్ సభ్యుడు గొండు రఘురామ్ అన్నారు. శాలిహుండం సచివాలయంలో పశుసంవర్ధక సహాయకునిగా పనిచేసిన కొత్తపల్లి గోవిందరావు రామచంద్రాపురం (అంబటివానిపేట) బదిలీ కావడంతో మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ, ఎంపీటీసీ గుండ అమ్ములు భాస్కరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు జల్లు గౌరిపతినాయుడు, చింతల గడ్డియ్య, పంచాయతీ కార్యదర్శి పి.సురేష్, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

ఆర్‌బీకేలతో రైతులకు భరోసా



రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మేలు జరుగుతోందని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. సింగుపురం–2లో రూ.22లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సతీష్, మండల వ్యవసాయాధికారి ఉషాకుమారి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్ప దివ్య, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, పార్టీ నాయకులు గుండ ఆదిత్యనాయుడు, బగ్గు అప్పారావు, గుండ మోహన్, నక్క శంకర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం



సుదర్శనేష్టి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్ : నగరంలోని పాలకొండ రోడ్డులో కోదండ రామాలయంలో సోమవారం నుంచి జరుగుతున్న అష్టోత్తర శత కలశస్నపన సుదర్శనేష్టి సహిత కల్యాణోత్సవంలో భాగంగా మంగళవారం సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి శేషాచార్యుల ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం పరిషత్, సుదర్శనేష్టి పూజలు, హోమం నిర్వహించి పూర్ణాహుతి చేశారు. పాంచరాత్రాగమ ప్రతిష్ఠాపనాచార్యులు చామర్తి శ్రీనివాచార్యులు మాట్లాడుతూ సుదర్శనేష్టిలో పాల్గొనడం ద్వారా కష్టాలు తొలగుతాయని చెప్పారు. కార్యక్రమంలో కోదండరామ భక్తబృందం, ఆలయ ఈవో గురునాథరావు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



విద్యార్థులకు కిట్లు అందిస్తున్న రామ్‌మనోహర్ నాయుడు, సూరిబాబు, కోణార్క్ శ్రీను

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని చేపలవీధి ప్రభుత్వ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు సహకారంతో పరీక్ష సామగ్రిని పదో తరగతి విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళింగ కోమటి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోణార్క్ శ్రీను, ప్రిన్సిపాల్ డి.లక్ష్మి, మండవిల్లి రవి, కింజరాపు రమేష్, ఎ.వి.రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విజయగణపతికి పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో విజయగణపతి ఆలయంలో మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.